విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 20 మార్చి 2025   8 పేజీలు

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు
సీపీఐ పోరాటం

- పాత్రికేయమిత్రులకు పిఠాపురంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
- 21న పిఠాపురానికి సీపీఐ రాష్ట్ర నేత కె. రామకృష్ణ రాక
- విలేకరుల సమావేశంలో తాటిపాక మధు

విశాలాంధ్ర - పిఠాపురం : గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు మూడు సెంట్లు భూమి దక్కేవరకు సిపిఐ పోరాటం ఆగదని, అందులో భాగంగా ఈనెల 21న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు రానున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. బుధవారం స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. మధు మాట్లాడుతూ యు కొత్తపల్లి మండలం కొమరగిరి ▶మిగతా 2లో..

మహిళల భద్రతకు శక్తి బృందాలు

- ప్రతి సబ్ డివిజన్‌కు ఒక శక్తి బృందం
- జిల్లా హెడ్ క్వార్టర్‌లో రెండు బృందాలు
- ఒక్కో బృందంలో ఎస్ఐ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో పోలీసు సిబ్బంది
- మహిళల్ని వేధించే వారి భరతం పట్టేందుకు 'శక్తి టీమ్స్'
- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహకిషోర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో మహిళల భద్రతకు పెద్దపీట వేశామని...మహిళల భద్రత కోసం నూతనంగా 7 శక్తి బృందాలు ఏర్పాటు చేసి రంగంలోకి దింపామని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ ను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆవరణలో జిల్లా ఎస్పీ పచ్చ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శక్తి - " మీ రక్షణ-మా ధ్యేయం" అనే నినాదంతో రూపొందించిన వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...మహిళలు సురక్షితంగా ఉన్న చోట సమాజం సురక్షితంగా ఉంటుంది అని అన్నారు. 24 గంటలు శక్తి టీమ్స్ విధి నిర్వహణలో ఉంటారన్నారు. బాలికలు, మహిళలు ఆపదలో ఉన్నప్పుడు సకాలంలో ఎలా స్పందించాలో, ఎంత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలో శక్తి టీమ్స్ కు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్లను మఫ్టీలో నిఘా వేస్తారన్నారు.

ఆపద సమయంలో శక్తి యాప్‌నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/9493206006(వాట్సప్ నెంబర్) కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేశారు. మహిళా చైతన్యం, స్వేచ్ఛ, భద్రత నినాదంతో శక్తి బృంద సభ్యులు పనిచేయాలని సూచించారు. మహిళలకు రక్షణగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి, వారి మొబైల్ ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎన్. బి.ఎం మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) ఏ.వీ సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) ఎల్. అర్జున్, డి.ఎస్.పి(ఎస్ బి) బి. రామకృష్ణ , జోనల్ డీఎస్పీలు, ఇన్స్పెక్టర్(ఎస్ బి) ఎ. శ్రీనివాస రావు, ఇన్‌స్పెక్టర్(డి సి ఆర్ బి), పవన్ కుమార్ రెడ్డి , శక్తి టీం మహిళా పోలీసులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకర్లు లక్ష్యాలను పూర్తి చేయాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: వ్యవసాయ పరమైన ఏలూరు జిల్లాలో వ్యవసాయ రంగానికి ఇతోధికంగా రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం త్రైమాసిక బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రైతులకు, ప్రభుత్వ పథకాల లబ్దిదారులకు విరివిగా రుణాలు అందించి వారి పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. పంటసాగు చేస్తు సిసి ఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులకు తప్పని సరిగా రుణాలు అందించాలని సూచించారు. జిల్లాలో 23,314 మంది సిసిఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులకు ఇంతవరకు రూ. 142.85 కోట్లు అందించారని, ఇదే సమయంలో సిసిఆర్సీ కార్డులు కలిగిన ప్రతి కౌలు రైతుకు రుణ పరపతి కల్పించాలని స్పష్టం చేశారు. కౌలు రైతులకు, మత్స్యకారులకు,పశుపోషణ నిమిత్తం చిన్నా, సన్నకారురైతులకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా చేయూతనివ్వాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డిసెంబరు వరకు రూ.6,639 కోట్లు స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు అందించారన్నారు. ప్రాధాన్యతా రంగాలకు ▶మిగతా 4లో..

సునీత విలియమ్స్ యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - అమలాపురం : భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లు మరియు బృందం అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ నుంచి స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూడ్రాగన్ 'ఫ్రీడమ్ ద్వారా భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు ఝామున అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సురక్షితంగా దిగడం పై మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేసారు. ఇది అంతరిక్ష పరిశోధనలలో మైలు రాయిగా నిలుస్తుందని అన్నారు. సునీతా విలియమ్స్ 59 సంవత్సరాల వయసులోనూ అంతరిక్ష పరిశోధనలకు వెళ్లి ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా నేటి యువతలో స్ఫూర్తిని నింపి మార్గదర్శకురాలిగా నిలిచారని అన్నారు. గతేడాది జూన్‌లో వీరు వెళ్లిన స్టార్ లైనర్ స్పేస్ షిప్‌లో సమస్యలు తలెత్తడంతో అక్కడే ఆగిపోయారని, దీంతో తిరిగి రావడానికి 9 నెలల పాటు అంతరిక్షంలో వేచి చూడాల్సి వచ్చిందన్నారు.

రీ సర్వే పూర్తయితే నోటీసులు

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -భీమవరం: రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి అయిన గ్రామాల్లోని రైతులకు 9(2) నోటీసులను అందచేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో రీ సర్వే, ఆర్ ఓ ఆర్, ఇనాం ఎస్టేట్, ల్యాండ్ గ్రౌండింగ్, వెబ్ ల్యాండ్ ఇష్యూ, తదితర అంశాల పురోగతిపై జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దారులు, మండల సర్వేయర్లతో జాయింట్ కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా సమీక్షించి మాట్లాడుతూ జిల్లాలోని రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిన 13 గ్రామాల్లో రైతులకు 9-(2) నోటీసులను అందజేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క రైతుకు తన భూమికి సంబంధించి నోటీసులు అందలేదని ఫిర్యాదులు రాకూడదని ▶మిగతా 2లో..

పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: మద్యం అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్, పోలీసు శాఖలది. మండలంలో ఎక్కడ ఆ పరిస్థితి లేదు. ఒక విధంగా మారుమూల, పల్లె అన్న తేడా లేకుండా బెల్టు షాపుల విక్రయాలు,

> రోడ్లపైనే మద్యపానం..ఎక్కడంటే అక్కడ బెల్టు దుకాణాలు..కావాల్సిన మద్యం ఎనీ టైం డోర్ డెలివరీ..యథేచ్ఛగా ఎమ్మార్పీ ఉల్లంఘనలు.. వేళలు పాటించని దుకాణదారులు..శృతి మించి పోతున్న మందుబాబుల ఆగడాలు..అయినా అటు పోలీస్..ఇటు ఎక్సైజ్ అధికారులకు పట్టడం లేదు. ప్రజలు మద్యం ఇబ్బందులపై ఫిర్యాదులు చేస్తున్నా ఆయా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఎక్సైజ్, పోలీసు శాఖలు మద్యం అక్రమాలపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తున్నాయి.

మందుబాబుల ఆగడాలు శృతి మించుతున్నాయి. చూస్తే మద్యం వ్యాపారుల అక్రమాలకు అధికారులే అండగా ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే మండలంలో దుకాణాలను దక్కించుకునేందుకు ఇప్పటికే తడిసి మోపెడైన ఫీజులతో వ్యాపారులు అల్లాడిపోతున్నారు. మండలంలో మద్యం దుకాణాలు 6 నిర్వహిస్తున్నారు.గ్రామాలలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే బెల్టు తీస్తాం.. ఎమ్మార్పీ నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.. మద్యం విషయంలో నేతల జోక్యాన్ని సహించేది లేదు..అని ▶మిగతా 2లో..

రాయితీపై వ్యవసాయ పనిముట్లు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రైతులు వ్యవసాయం చేసుకోవడానికి రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేయనున్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు తెలిపారు. మండలంలో పరింపూడి, గవరవరం, గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు రైతులతో మాట్లాడుతూ రైతులకు వ్యక్తిగతంగా రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ట్రాక్టర్ పనిముట్లు, స్ప్రెయింగ్ యంత్రాలు, పవర్ టిల్లర్లు , చిన్న, సన్నకారు రైతులకు 50% రాయితీపై ఇస్తున్నామని తెలిపారు. యంత్రాలు కావలసిన రైతులు, రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. మొక్కజొన్న, వరి, పంటలను ఆయన సందర్శించారు. అభ్యంత రాలు ఉంటే రైతులు తమను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లిలో ప్రశాంతంగా రెండోరోజు పదోతరగతి పరీక్షలు

విశాలాంధ్ర-ముదినేపల్లి: పదవ తరగతి హిందీ పరీక్ష ముదినేపల్లి మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ముదినేపల్లి మండలంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.ముదినేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో 193 మంది విద్యార్థులకు, 193 మంది హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 191 మందికి 189 మంది విద్యార్థులు , సహాయమాత ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 98 మంది, 98 మంది విద్యార్థులు, పెదగొన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 142 మందికి, 140 మంది విద్యార్థులు హాజరయ్యారు. మండలంలో 4 కేంద్రాలలో 624 మందికి, 620 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 4 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ కె.నరేష్ కుమార్ వివరించారు.

రెండవ రోజు పది పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర-టి నరసాపురం:మండలంలో రెండో రోజు పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు విద్యాశాఖాధికారి టి.రామ్మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో జరిగిన హిందీ పరీక్షకు మండలంలోని బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 221 మంది విద్యార్థులకు 12 మంది గైర్హాజరు కాగా 209 మంది హాజరయ్యారు. టి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177 మందికి విద్యార్థులకు ఐదుగురు గైర్హాజరు కాగా 172 మంది హాజరయ్యారు. అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాలలో నూరుశాతం హాజరైనట్లు ఆయన తెలిపారు.

నోటీసులు (1వ పేజీ తరువాయి)

అన్నారు. ఇంకా గ్రౌండ్ ట్రూతింగ్ పనులు జరుగుతున్న ఏడు గ్రామాలలోనూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ సర్వేలు, వీఆర్వోలు గ్రామపంచాయతీలో పి4 సర్వే మార్చి 18 నాటికల్లా ముగిసినందున ఇంకా పూర్తికానివి త్వరితగతిన గ్రామపంచాయతీల సిబ్బందిని సమన్వయం చేసుకుని రీ సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ ఓ ఆర్, పిఓటి కేసులకు సంబంధించి ఇబ్బందులను తహసీల్దారులు, డిప్యూటీ తహసీల్దార్లు డేటాను అప్డేట్ చేయాలని అన్నారు. ఇళ్ల స్థలాలు పున పరిశీలనలో ఎంతమంది అర్హులు, అనర్హులను గుర్తించారో పూర్తిస్థాయి సమాచారమును రెండు రోజుల్లో అందజేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింట్ సి హెచ్ రవికుమార్, డిటిలు ఎం.సన్యాసిరావు, జీవన రాణి, ఇడిఎమ్ ఎం.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలు (1వ పేజీ తరువాయి)

సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరికలు చేసినా క్షేత్రస్థాయిలో ఎక్కడా వాటిని పట్టించుకున్న నాయకులు కానీ, అధికారులు కానీ లేరు. పైగా దాదాపు ప్రతి గ్రామంలో ఒకటికి మించి బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం ఒక ఎత్తు అయితే.. లైసెన్సు మద్యం షాపుల యజమానులే నేరుగా మద్యాన్ని గ్రామాలలో డెలివరీ చేయడం వారి తెగింపునకు నిదర్శనంగా కనపడుతోంది.

నిబంధనలు ఉల్లంఘన...

జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలు,పల్లెల్లో అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. కొన్ని గ్రామాలలో ఆరుబయటే, ప్రధాన రహదారులపైనే మందుబాబులు మద్యం తాగుతూ అల్లర్లు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు.గ్రామాలలో వీధి వీధినా బెల్ట్ షాపులు నిర్వహించుకుంటున్నా పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇక పలు ప్రాంతాలలో మద్యం షాపులు వేళలు కూడా పాటించడం లేదు. ఎనీ టైం అన్న తరహాలో కొన్నిచోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం షాపులకు పర్మిట్ రూములు అనుమతులు లేకపోయినా సిట్టింగ్‌లు ఏర్పాటు చేసి విక్రయాలు చేస్తున్నారు. దీంతో రెస్టారెంట్ తరహాలో మద్యం షాపులు నడుస్తున్నాయి. సమయాన్ని బట్టి ఎమ్మార్పీకి అదనంగా వసూలు చేస్తూ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. పలు దుకాణాల్లో ఎమ్మార్పీ ధర కంటే అదనంగా రూ.30 నుంచి 40 వరకు వసూలు చేస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూస్తున్న పాపాన పోవడం లేదు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ మద్యం దుకాణాలు నిర్వహించేవారు. గ్రామీణ ప్రాంతాలలో దొంగచాటుగా ఒకటి లేదా రెండు బెల్ట్ షాపులు మాత్రమే ఉండేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లాటరీ విధానంలో నిబంధనలను విధిస్తూ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసినప్పటికీ, మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ఒకటి నుండి ఐదు వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళలో మద్యం దుకాణాల వద్ద కూడా మందుబాబులు రెచ్చిపోతూ మద్యం దుకాణంలో ఉన్న బ్రాందీ సీసాలను పగలకొట్టడానికి కూడా వెనుకాడడం లేదు. సంబంధిత అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణం జోక్యం చేసుకొని మద్యం విక్రయాలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

సీపీఐ పోరాటం (1వ పేజీ తరువాయి)

ఫేజ్ టూలో 72 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దీనిని కొంతమంది భూకబ్జాదారులు 31 ఎకరాలను అక్రమంగా సాగు చేస్తున్నారని తెలిపారు. మరో 41 ఎకరాలు కబ్జా చేయడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాపాడ వలసిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఉప్పాడ కొత్తపల్లి మండ లంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల వద్ద నుండి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాల దరఖాస్తులు రాశామని వారందరూ దరఖాస్తు తీసుకుని ఈ నెల 21న శుక్రవారం ఉదయం 10 గంటలకు కొమరగిరి జంక్షన్‌కు చేరుకోవాలని అక్కడి నుండి ర్యాలీగా యు కొత్తపల్లి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుంటామని తెలిపారు. అక్కడ దరఖాస్తులు ఎమ్మార్వోకు ఇస్తామని మధు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.కోటేశ్వరరావు, హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ భూమిలో పేదలందరికీ మూడు సెంట్లు భూమి తక్షణమే ఇచ్చి ఐదు లక్షల రూపాయల రుణ సాయంతో ఇల్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ విలేకరుల సమా వేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎ. భవాని తదితరులు పాల్గొన్నారు.

ధీరవనిత సునీతా... నీ సాహసం హ్యాట్సాఫ్

విశాలాంధ్ర-లింగపాలెం: ధీరవనిత సునీతా... నీ సాహసం హాట్సాఫ్... మానవాళికే నీవు స్ఫూర్తిదాయకం... అంటూ సునీత విలియమ్స్ పై ప్రశంసలు గుప్పించారు. అంతరిక్షంలో నుంచి భూమికి చేరుకున్న సునీత విలియమ్స్ గురించిన చర్చ లింగపాలెం మండల మంతా కొనసాగింది.గ్రామీణ ప్రాంతాలలో, పల్లెల్లో సునీత విలియమ్స్ సాహసంపై చర్చించుకున్నారు. అధికారులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, రాజకీయనాయకులు, రైతులు, సామాన్యులు ఇలా అన్ని రంగాలలోని ప్రజలు ఈమె సాహసంపై ప్రశంసలు కురిపించారు. అనేకమంది ఈమె అంతరిక్షం నుంచి భువికి దిగిన సమయాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈమె రాక విజయవంతంగా జరగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ప్రతి ఒక్కరు సునీత విలియమ్స్ పేరును కీర్తించారు. కార్యాలయాలకు వచ్చిన ఉద్యోగులు ముందుగా అంతరిక్షం నుంచి భూమికి వచ్చిన సునీత విలియమ్స్ పైనే మాట్లాడుకున్నారు. ఇది గొప్ప విజయ మని సంభోధించుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో సునీత విలియమ్స్ గురించి ప్రత్యేకంగా విద్యార్థులకు బోధించారు. వ్యవసాయ కూలీలు సైతం పనులు చేస్తూ ఈమె గురించే మాట్లాడుకోవడం ఆసక్తి కలిగించింది. సునీత విలియమ్స్ అంతరిక్ష నుంచి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని లింగపాలెం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వాణి, మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్, సిబ్బందితో కలిసి సంబరాలు చేసుకున్నారు. తమ కార్యాలయపు ఉద్యోగులకు స్వీట్స్ తినిపించారు. మిత్రదీప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సందీప్, దళిత నాయకులు సుమన్ సునీత విలియమ్స్ రాకపై సంబరాలు చేశారు.

వడాలి-సింగరాయపాలెం-కోరుకొల్లు రహదారి మరమ్మతులు

విశాలాంధ్ర-ముదినేపల్లి: ముదినేపల్లి-సింగరాయపాలెం-కోరుకొల్లు ప్రధాన రహదారికి నిధులు మంజూరు కావడంతో మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. సుమారు 25 కిలోమీటర్లు ఆర్ అండ్ బి రహదారి శిథిలం కావడంతో రహదారి మరమ్మతులకు రూ.4 కోట్లు నిధులు మంజూరు కావడంతో రహదారి పూర్తిగా దెబ్బతిన్న కొన్ని చోట్ల పనులు చేపట్టారు. వడాలి సెంటర్ నుండి ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు వేగవంతం చేసేందుకు నిర్దిష్ట సమయానికి పూర్తి చేయనున్నట్లు ఏఈ అరవింద్ వివరించారు.

కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర-ఏలూరు: కూటమి ప్రభుత్వం రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్ చేసే విధానాన్ని స్వాగతిస్తున్నామని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కె.వి.మురళీరాజ్, ఉపాధ్యక్షుడు బి.కోటేశ్వరరావు తెలియచేసారు. బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. 2012- 2014 సంవత్సరంలో ఏపీపీఎస్సీ నిర్వహించిన రాత పరీక్ష ద్వారా రాష్ట్రంలో సుమారు 1800 మంది గ్రామ రెవెన్యూ అధికారులుగా నియామకం పొంది ఉన్నారని వారందరూ ఉన్నత విద్యార్హతలు, సాంకేతిక నైపుణ్యం ఉన్నారని తెలిపారు.రెవిన్యూ శాఖలో సుమారు 13 సంవత్సరములుగా సేవలందిస్తూ ఎటువంటి పదోన్నతి పొందలేదని వారికి ఈ రేషనలైజేషన్‌లో భాగంగా అర్హత కలిగిన వారికి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి కల్పించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సల్మాన్‌రాజ్, వీఆర్వోలు ప్రసాద్,శివనాగకృష్ణ,అరుణ్ కుమార్ శివ, ప్రమీల,ఇందిర, పావని పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, కొండూరి స్క్వేర్, డి.నం.36 7 14, కొండూరి వీధి, ఇన్నిస్‌పేట, రాజమండ్రి-533102.
రిజిస్టర్డ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, సి/ఓ. బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై-పూనె రోడ్, ఆకృది పూనె-411035.

BAJAJ FINANCE

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క 8(1) నిబంధనతో చదివే అనుబంధం-4 ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ఈ కింది పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ రిజిస్టర్డ్ పోస్టు ("నోటీసు") ద్వారా డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన8-(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) కింద రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి, దిగువ వివరించిన ఆస్తిని కింద దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా చెల్లింపు/పరిపూర్తత తేదీ వరకు ఒప్పంద రేట్లతో భవిష్యత్తు వడ్డీ, వెచ్చించిన వ్యయాలు, చార్జీలు మొదలైన వాటితో పాటుగా ఈ కింద పేర్కొన్న మొత్తం కొరకు బిఎఫ్ఎల్ చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని 13(8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను గమనించవలసిందిగా కోరడమైనది.

లోన్ ఎక్కౌంట్ నం./రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)పేరు & చిరునామాలు	హామీగా పెట్టిన స్థిర ఆస్తి వివరాలు	సెక్షన్ 13(2) కింద నోటీసు తేదీ & నోటీసులో పేర్కొన్న బకాయి / స్వాధీనత తేదీ
లోన్ఎక్కౌంట్ నం: P467PBD5117502, బ్రాంచ్: రాజమండ్రి 1. శ్రీ రావి కిషోర్ రెడ్డి సి/ఓ. అబ్బులు రెడ్డి, ఆర్/ఓ. 1-66 వేములూరు గ్రామం, కొవ్వూరు మండలం, వేములూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534250. సంప్రదించు నం:9676921687,ఇ-మెయిల్ ఐడి: VICKY2280AMC@GMAIL.COM మరియు ఆర్.ఎస్.నం.75/2ఏ డి.నం. 1-68, అసెస్‌మెంట్ నం.63, వేములూరు గ్రామం, వేములూరు గ్రామపంచాయతీ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు ఎస్ఆర్ఓ, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350 నందు కూడా. 2. ప్రతిభ బండి సి/ఓ. శేర ఆర్. రవి కిషోర్, ఆర్/ఓ. 1-66 కొత్తపేట, వేములూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534250. సంప్రదించు నం:9676921687, ఇ-మెయిల్ ఐడి: VICKY2280AMC@GMAIL.COM.	ఉమ్మడి ఏరియాల్లో దామాషా వాటాతో పాటు ఆంధ్రప్రదేశ్-534350, పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు ఎస్ఆర్ఓ, వేములూరు గ్రామపంచాయతీ ఏరియా, వేములూరు గ్రామం, ఆర్.ఎస్.నం. 75/2ఏ డి.నం.1-68, అసెస్‌మెంట్ నం.63 యొక్క ఆస్తి యావత్తు. (ఏరియా కొలత - 411 చదరపు గజాలు) సరిహద్దులు: తూరు: కూచిపూడి సూర్యారావుకు చెందిన ఇల్లు మరియు స్థలం, పడమర: ముళ్లపూడి రంగారావుకు చెందిన కాంపౌండ్ గోడ, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముళ్లపూడి రంగారావుకు చెందిన స్థలం.	06/06/2024 & రూ.3970580/- లాంఛన ప్రాయ స్వాధీనత తేదీ: 15-03-2025

తేదీ : 20/03/2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ సం/-అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

హాప్ డైలీ అవుట్‌లెట్ ప్రారంభించిన హట్సన్

విశాలాంధ్ర-భీమవరం: భారతదేశపు ప్రముఖ ప్రైవేట్ రంగం డైరీ కంపెనీ హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ నేడు భీమవరం లో 4000 వ హాప్ డైలీ అవుట్ లెట్‌ను ప్రారంభించింది. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత మరియు తాజాదనం గల డైరీ ఉత్పత్తులను అందచేయడం లక్ష్యంగా అవుట్లెట్ ను ఏర్పాటు చేశామని హట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రతినిధి ఆర్.జి. చంద్రమోగన్ చెప్పారు. హెచ్ఏపీ డైలీ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్ కంపెనీ

యొక్క రీటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉండనున్నారు. అరుణ్ ఐస్ క్రీమ్‌లు, ఆరోక్య, హానోబర్ సహా విస్తృత శ్రేణి బ్రాండ్స్‌ను అందిస్తుందన్నారు. ఈ స్టోర్స్ ఐస్ క్రీములు, తాజా పాలు, పెరుగు, మజ్జిక, పనీర్, యోగర్ట్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న ఇంకా ఎన్నింటినో విక్రయిస్తుందన్నారు. ప్రత్యక్ష వినియోగదారు సేల్ మాత్రమే కాకుండా హాప్ డైలీ అవుట్‌లెట్స్ తమకు సమీపంలో ఉన్న రీటైల్ అవుట్‌లెట్స్‌కు కూడా సరఫరా చేస్తాయన్నారు. ఉత్పత్తుల లభ్యతను పెంచుతాయని, బ్రాండ్ అందరికీ చేరుకోవడాన్ని విస్తరిస్తా యన్నారు. తాజా, ఉన్నతమైన నాణ్యత గల డైరీ ఉత్పత్తులను వినియోగదారులకు సన్నిహితంగా తీసుకురావడానికి భీమవరం లో అవుట్ లెట్ ఏర్పాటు చేశామన్నారు. హట్సన్ ఆగ్రో వారు వినూత్న నాణ్యతల పైన ఎల్లప్పుడూ దృష్టి కేంద్రీకరిస్తారని, డైరీ రైతులు మరియు ఫ్రాంఛైజీ భాగస్వాముల కోసం కొత్త అవకాశాలను సృష్టించే సమయంలో అందుబాటులో ఉంచడాన్ని నిర్ధారిస్తారని తెలిపారు.

దొంగిలించిన సెల్‌ఫోన్లు రికవరీ

విశాలాంధ్ర- భీమవరం టౌన్: దొంగిలించబడిన లేదా చేజార్చుకున్న సుమారు 23 లక్షల రూపాయల విలువగల 155 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి తిరిగి బాధితులకు అందజేసామని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి విలేకరులకు తెలిపారు. బుధవారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 1394 సెల్ ఫోన్ల రికవరీ చేశామని వీటి విలువ సుమారు రూ 2,09,10,000 ఉంటాయని తెలిపారు. ఇంతవరకు సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు ఇంటి వద్దనే కూర్చొని 9154966503 వాట్సాప్ నెంబర్ కి " హాయ్ .." లేదా " హెల్ప్ .." అని మెసేజ్ చేసి, వచ్చిన లింక్ ద్వారా ఆన్లైన్‌లో మొబైల్ ఫోన్ కు సంబంధించిన వివరాలు నింపితే చాలు పోగొట్టుకున్న మీ మొబైల్‌ని రికవరీ చేసి మీకు అందిస్తామని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరు తప్పకుండా ఈ సేవలు వినియోగించుకోవాలన్నారు,. ఎవరి మొబైల్ నైనా దొంగిలించిన, దొరికిన వెంటనే పోలీస్ కార్యాలయంలో సబ్మిట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, జిల్లా ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, భీమవరం సబ్ డివిజన్ డీఎస్పీ, రావూరి గణేష్ జయసూర్య, నరసాపురం డిఎస్పీ జి.శ్రీ వేద, తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్,వి.పుల్లారావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వరరావు, ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) డి.సురేష్, ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

22న ఆశీలు బహిరంగ వేలం

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం పురపాలకసంఘ పరిధిలోని మార్కెట్, జంతు వధశాలల నుంచి 2025 - 2026 ఆర్థిక సంవత్సరము ఆశీలు వసూలు గుత్త హక్కు కొరకు ఈ నెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు భీమవరం పురపాలకసంఘ కార్యాలయంలో బహిరంగ వేలము నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటలో పాల్గొను పాటదారులు 5 లక్షల రూపాయల విలువగల సాల్వెన్సీ సర్టిఫికేట్, రెండు లక్షల రూపాయల దరావత్తు నగదును పాట సమయంలో దాఖలు చేసి పాటలో పాల్గొనాలని ఇతర నియమ నిబంధనలను, షరతులను కార్యాలయం పనివేళల్లో తెలుసుకోవాలని ఆయన సూచించారు.

కుమ్మరిరేవులో తాగునీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: కుమ్మరి రేవు ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో కుమ్మరి రేవు ప్రాంతంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా కుమ్మరి రేవు ప్రాంతంలో 1000 కుటుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో మాత్రమే కుమ్మరి రేవు సమస్యలు రాజకీయ పార్టీల అజెండాలో పరిష్కారానికి ఉంటాయని ఎన్నికల అనంతరం చేసిన వాగ్దానాలను అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కుమ్మరి రేవు ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ

ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభంలోనే ఏలూరు నగరంలో తాగునీటి సమస్య వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది వేసవి కాలంలో కుమ్మరి రేవు ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రజలు ఆందోళన చేపట్టిన తరువాత కార్పొరేషన్ అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కోసం తాత్కాలిక ఏర్పాట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఆనాడు కుమ్మరి రేవు ప్రాంతంలో తాగునీటి అవసరాల కోసం బోరు వేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని చెప్పిన అధికారులు నేటికీ ఆ పనులను ప్రారంభించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి కుమ్మరి రేవుతో పాటు ఏలూరు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వర ప్రసాద్,కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మీ,భవాని, శాయన అభిలాష్ కుమార్,గొర్లి స్వాతి,జిల్లా సమితి సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, వేంకట లక్ష్మీ, మంగ తాయారు,నాగ మణి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

గాఢనిద్రలో ఆర్అండ్‌బి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: చింతలపూడి నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నస్థితికి చేరడానికి ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమే కారణమని జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి సంక్రాంతి నాటికే రోడ్లు బాగుపడుతాయని చెప్పినప్పటికీ చింతలపూడి నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి ఇంజనీర్లు మాత్రం రోడ్లు వేయడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు,పలు అనుమానాలకు దారి తీస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో ఇతర నియోజకవర్గాలలో రోడ్లు నిర్మాణాలు పూర్తి చేసారని, కొన్ని ప్రాంతాల్లో రహదారులపై ఉన్న గుంతలు పూడ్చి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారని,కాని చింతలపూడి నియోజకవర్గంలో మాత్రం ఆర్ అండ్ బి అధికారుల వైఫల్యం,తీవ్రమైన నిర్లక్ష్యం వలన ప్రయాణికులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఎప్పుడు ఏది అడిగినా టెండర్లు పిలిచామని, చెట్లు నరికిస్తున్నామని, రోడ్లు తవ్వుతున్నామని, గుంతలు కొన్ని పూడ్చామని ఏవో కుంటి సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో చెప్పుకోవడానికి ఏ ఒక్క రోడ్డు కూడా పూర్తి చేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల తీరు ఇలాగే కొనసాగితే అధికార పార్టీల తరుపున ప్రజల పక్షాన రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తామని మేకా ఈశ్వరయ్య హెచ్చరించారు.

ఆర్ అండ్ బి అధికారులు నిద్ర మత్తు నుంచి బయట పడి నియోజకవర్గంలోని రోడ్లు తక్షణమే వేయాలని లేని పక్షంలో రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేసి ప్రజల తరుపున నిలబడతామని ఆయన హెచ్చరించారు.

పూర్ణిమకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్‌డివోగా విధులు నిర్వర్తించి కర్ణాటకకు బదిలీపై వెళుతున్న పి. పూర్ణిమకు ఘనంగా వీడ్కోలు పలికారు. స్థానిక గౌతమీ సమావేశ

మందిరంలో బ్యాంకర్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఆర్బిఐ ఎల్‌డివో పూర్ణిమను శాలువతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా యంత్రాంగానికి సమన్వయంగా ఉంటూ గత రెండేళ్లుగా సమర్థవంతంగా సేవలు అందించిన పి. పూర్ణిమను అభినందించారు. లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్. శ్రీనివాస్, ఎల్డిఎం డి. నీలాంద్రి పూర్ణిమను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం అనీల్‌కాంత్, వివిధ శాఖల బ్యాంక్ కంట్రోలర్లు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర -జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ వద్ద మెట్ట ప్రాంత కాపు మహిళా సేవా సమాఖ్య" ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల సాయి స్ఫూర్తి హాస్పిటల్ పిల్లల డాక్టర్ సంకు నాగ రత్నం చేతుల మీదుగా ప్రారంభో త్సవం చేశారు.ఈ సందర్భంగా మెట్ట ప్రాంత కాపు సేవా సమాఖ్య నాయ కులు

మాట్లాడుతూ సుదీర్ఘ ప్రాంతాల నుంచి ఏరియా హాస్పిటల్‌కు రోగులు వస్తుంటారని, ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి శైలజ, ఆకుల సీత, బండారు సత్యవతి, వెలగా ప్రసన్న, ఎర్రం శెట్టి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వ్యోమగామి సునీతకు అభినందనలు

విశాలాంధ్ర -భీమవరం: సుదీర్ఘ అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకుని సురక్షితంగా భూమికి చేరిన సునీత విలియమ్స్ కు, ఇతర రోదసీకులకు డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల, శ్రీవిజ్ఞానవేదిక అభినందనలు తెలిపాయి. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం నిర్వహించిన అభినందన సభలో కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండు రంగరాజు మాట్లాడుతూ వ్యోమగామి సునీత విలియమ్స్ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామన్నారు. కళాశాల

ప్రిన్సిపాల్ డాక్టర్ అంజన్ కుమార్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

విశాలాంధ్ర - ఏలూరు: జిల్లా వ్యాప్తంగా బుధవారం టెన్త్ హిందీ సబ్జెక్టు పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని డీఈవో ఎం. వెంకట లక్ష్మమ్మ తెలిపారు. మొత్తం 22,739 మందికి గాను 22,277 మంది పరీక్షకు హాజరు కాగా462 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఈవో తెలిపారు. మొత్తం మీద 97.97 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. విద్యాశాఖ అధికారులు మొత్తం 70 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈఓ పేర్కొన్నారు ఏపీ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య ఇంగ్లీష్ సబ్జెక్టు పరీక్షకు 411 మందికి గాను 353 మంది హాజరు కాగా 58 మంది గైర్హాజరయ్యారని డిఈఓ వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

8వ ఆర్థిక గణనకు జిల్లాస్థాయి కమిటీ

విశాలాంధ్ర-ఏలూరు: వచ్చే నెల నుండి దేశవ్యాప్తంగా 8వ ఆర్థిక గణన నిర్వహించనున్న నేపథ్యంలో ఆర్థిక గణనను సులభతరం చేయడానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేస్తూ కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టర్ చైర్ పర్సన్‌గా, మెంబర్ కన్వీనర్‌గా జిల్లా ఎకనామిక్స్, స్టాటిటిక్స్ ఆఫీసర్(సిపిఓ) వ్యవహరిస్తారు. జిల్లా ఎస్.పి.,జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు,జిల్లా పరిశ్రమల అధికారి, డిఐపిఆర్ఓ,ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిపివో, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనరు, ఎన్ఎస్ఎస్ఓ ప్రతినిధి, జిల్లాస్థాయి ఐటి నిపుణులు సభ్యు లుగా ఉంటారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆర్థిక గణనను సులభతరంగా కొనసాగించేందుకు జిల్లాస్థాయి కమిటీ పర్యవేక్షిస్తుంది.

గేట్స్ ఫౌండేషన్‌తో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర -భీమవరం: గేట్స్ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకున్న కీలక ఒప్పందాలు రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడతాయని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీని వాసవర్మ అన్నారు. ఢిల్లీలో బుధవారం మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ఐటీ దిగ్గజం బిల్ గేట్స్‌తో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పాల్గొన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం మధ్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఉద్యోగ ఉపాధి కల్పన తదితర కీలక రంగాల్లో సేవలను మెరుగుపర్చడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రెడిక్టివ్ ఎనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల వినియోగానికి ఉన్న అవకాశాలపైన కీలక చర్చలు జరిగాయని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి మద్దతుగా బిల్ గేట్స్ ముందుకు వచ్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలిసిన పీఎంపీలు

విశాలాంధ్ర – గణపవరం: పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నూతనంగా బాధ్య తలు స్వీకరించిన డాక్టర్ జి. గీతా భాయ్‌ను భీమవరం డిఎంఅండ్ హెచ్‌ఓ కార్యాలయంలో పీఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పి ఎం పి అసోసియేషన్) పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, గణప వరం మండ లం కాశిపాడు గ్రామానికి చెందిన ఏ ఆర్ కె. పరమే శ్వర్లు, ప్రధాన కార్య దర్శి ఎస్. సుభాన్, కోశాధికారి మునగాల జితేంద్ర, నిడమర్తి రంగ ప్రసాద్ కలసి ఆమెకు శుభా కాంక్షలు తెలిపారు. 60 వసంతాల సావనీరు,ఇండోర్ ప్లాంట్‌ను అందజేశారు.

హిందీ పరీక్షకు 337 మంది గైర్హాజరు

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : యస్.యస్.సి. హిందీ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 21999 మంది విద్యార్థులకు గాను,21622 మంది విద్యార్థులు, పరీక్ష రాశారని 337 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని విద్యాశాఖ అధికారి ఇ.వి.వి.ఎస్.ఎస్. ఎస్.ఎస్.బి.ఎల్. నారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర -భీమవరం: చెట్లు, కొమ్మలు తొలగించుట లైన్లు మరమ్మతుల నిమిత్తం 20వ తేదీ గురువారం ఉదయం 8 గం" నుండి మధ్యాహ్నం 1 గం" వరకు రాయలం బైపాస్ రోడ్ ఏరియా లోని కొన్ని ప్రాంతాలకు, చినఅమిరం గ్రామానికి పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సర్వే శాతం పెరగాలి

విశాలాంధ్ర – గణపవరం: అంటువ్యాధులు, అంటువ్యాధులు కానివి ప్రతిరోజు సర్వే చేస్తున్న వారు ఒకటి నుండి రెండు శాతం సర్వే పెరగాలని గణపవరం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ పల్లికొండ కిరణ్మయి అన్నారు. బుధవారం ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి ఎస్ , ఏఎన్ఎం లకు ఎన్ సి డి సి డి లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి వారి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో పాల్గొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లాలోని వైద్యాధికారు లందరికీ, సూపర్వైజర్లకు ఎం ఎల్ హెచ్ పి లకు జూమ్ లో ప్రాథమిక రివ్యూ నిర్వహించారు. జిల్లాను ప్రతి ప్రోగ్రాం లో ప్రథమ స్థానంలో ఉంచుటకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించి అన్ని ప్రోగ్రాములు 100% అయ్యేలాగా కృషి చేయాలని జూమ్ మీటింగ్ లో తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రహదారిపైనే వ్యర్థాలు

విశాలాంధ్ర -పెనుమంట్ర: మాముదూరు గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. గ్రామంలో సేకరించిన చెత్తను దంతుపల్లి మార్గంలో గోస్తాని నదికి చేర్చి పెద్ద ఎత్తున డంప్ చేస్తున్నారు. స్థానికంగా సంపద కేంద్రం ఉన్నప్ప టికీ దాన్ని కేవలం అలంకార ప్రాయంగా వదిలేశారు. దీంతో గ్రామంలో చెత్తతో దుర్వాసన, దోమ లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దంతుపల్లి మార్గంలో చెత్తను వేయడంతో అటు ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో కాకుండా ఇలా రహదారి పక్కన పోసి వెళ్లిపోవ దంతో పాటు తరచూ తగలబెడుతున్నారు. గ్రామ సచివాలయానికి సమీపంలో పంట కాలువను చేర్చి చెత్తను సైతం పడేస్తున్నారు. వ్యర్థాల నుంచి వెలువడే పొగ కాలుష్య కారకంగా మారుతుంది.ఈ చెత్తతో దోమలు పెరగడంతో విష జ్వరాలు ప్రబలు తాయని ఆవేదన చెందుతున్నారు. అధికారులు వారు కేటాయించిన డంపింగ్ యార్డ్ స్థలాల్లో గ్రామంలో సేకరించిన వ్యర్థాలను వేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర – కొయ్యలగూడెం : మీసేవ కేంద్రాలు నిర్వహించే నిర్వాహకులకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఈ సేవ కేంద్రం వద్ద మీసేవ నిర్వాహకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహ కులు మాట్లాడుతూ మీ సేవ కేంద్రాలలో అన్ని సర్వీసులు ఆన్లైన్ చేసే విధంగా, మరల మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని నారా లోకేష్ అసెంబ్లీలో పలికిన మాటలు హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మీసేవ కేంద్రాల నిర్వాహకులు తిరుమల శెట్టి గంగాధర్‌రావు, నల్లూరి శ్రీను, వాగు పార్థసారథి, ఉద్దండం రమేష్, సంకు బాలు, తాడి సాయి, నగేష్, రాజు, చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డిని పరామర్శించిన తాతాజీ

విశాలాంధ్ర – పాలకొల్లు: మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న, మాజీ టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి తల్లి యర్రం పిచ్చమ్మ (85) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, బుధ వారం బాపట్ల జిల్లా మేదర్ల మెట్ట గ్రామంలోని వైవి సుబ్బారెడ్డి ఇంటికి స్వయంగా వెళ్లి సుబ్బా రెడ్డిని పరామర్శించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. చెన్ను విజయ్, పాలపర్తి కృపనాథ్, శీలం సూరిబాబు పాల్గొన్నారు.

పూర్తి చేయాలి (1వ పేజీ తరువాయి)

సంబంధించి రూ.15,778 కోట్లకు ఇంతవరకు 13,277 కోట్లు(84.15) శాతం రుణాలు అందించారని, మార్చి చివరినాటికి నూరుశాతం లక్ష్యాలను సాధించాలన్నారు. ఆర్బిఐ నిబంధనల ప్రకారం సిడి రేషియో ప్రమాణం కనీసం 60 శాతం ఉండాల్సి వుండగా ఏలూరు జిల్లాలో ఇది 199 శాతంగా ఉండటం మంచి పరిణామమన్నారు. పిఎం స్వానిధి, పిఎం విశ్వకర్మ, పిఎం ఇజిపి, వంటి పథకాల్లో పెండింగ్ లో ఉన్న, తిరస్కరించబడిన దరఖాస్తులను పునఃపరిశీలన చేసి రుణాలు మంజూరు కొరకు సంబంధిత లబ్దిదారులకు ఫోన్ కాల్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. ముద్ర రుణాలపై విస్తృతంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఆర్బిఐ ఎల్ డిఓ పి. పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్. శ్రీనివాస్, ఎల్ డిఎం డి. నీలాద్రి, నాబార్డ్ డిడిఎం అనీల్ కాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, ఉద్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఐఈఈఈ ఓ విజ్ఞానగని

విశాలాంధ్ర–తాడేపల్లిగూడెం : ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐ ఈఈఈ) ఓ విజ్ఞాన గని అని, అందులోని జ్ఞానాన్ని ఎవరైతే సద్వినియోగం చేసుకుంటారో వారు ఉన్నత స్థానాలకు ఎదుగు తారని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ పూర్వ జనరల్ మేనేజర్ డాక్టర్ కప్పగంటు రామకృష్ణ తెలిపారు. నిట్‌లోని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం, డిఎస్ఐఆర్- సిఆర్‌టిడిహెచ్,ఐ ఈఈఈ నిట్ స్టూడెంట్స్ బ్రాంచ్, ఐ ఈఈఈ పిఈఎస్, పిఈఎల్ఎస్ ఆధ్వర్యంలో జాయింట్ చాప్టర్ వైజాగ్ బే విభాగం సహకారంతో స్మార్ట్ గ్రిడ్ లో అధునాతన సాంకేతికతలు, భవిష్యత్తు అవకాశాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ఐ ఈఈఈ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. స్మార్ట్ ఎలక్ట్రికల్ గ్రిడ్‌లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు న్నాయని, వాటిని అందిపుచ్చుకునే నైపుణ్యాలను విద్యార్థులు మెరుగుపరుచుకోవాలని వివరించారు. నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి రమేష్ మాట్లాడుటూ ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహనను పెంచుకోవటంతోపాటు సాంకేతికతపై పట్టు సాధించాలన్నారు. ఐ ఈఈఈలో సభ్యత్వం తీసుకోవటం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయన్నారు. ఈ సంస్థలో అనుభవజ్ఞులైన ఆచార్యులు, నిపుణులైన ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు సభ్యులుగా ఉన్నారని, ఎవరికి ఏ సమాచారం కావాలన్న వారు అందజేస్తారని వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రామకృష్ణను ఆచార్యులు ఘనంగా సత్కరించారు. ప్రయోగశాలలను తిలకించారు. ఈకార్య క్రమంలో ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వీరా కుమారి, డాక్టర్ మధు, డాక్టర్ దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ కన్నీటి యాత్రకు తరలిన బాధితులు

విశాలాంధ్ర -భీమవరం: అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ డిపాజిటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో జరిగిన కన్నీటి పాదయాత్రకు భీమవరం, ఉండి, పాలకొల్లు కైకలూరు శాఖల నుంచి పెద్ద సంఖ్యలో బాధితులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భీమవరం బ్రాంచ్ కార్యదర్శి కె.గోపాలకృష్ణ మాట్లాడుతూ పాలకులు తమ కన్నీటి పాదయాత్రకు స్పందించాలని, లేనిపక్షంలో లక్షలాది మంది అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి ఘోషలో కొట్టుకుపోతారని హెచ్చరించారు.

CHANGE OF NAME

I, **BHUPATHIRAJU VENKATA BANGARA RAJU, S/O BHUPATHIRAJU SREE RAMA RAJU** residing at D.No.27-4-14/3, Royal Avenue, Srirampuram, Sivaraopeta, Bhimavaram, West Godavari District - 534202, Andhra Pradesh. I have changed my Name from **BHUPATHIRAJU MADHU (Old Name) to BHUPATHIRAJU VENKATA BANGARA RAJU (New Name).** Hence after all my documents and correspondence will be continue with my New Names as **BHUPATHIRAJU VENKATA BANGARA RAJU.**

CHANGE OF SURNAME

I, **HARITHA PRIYA DANDU, W/O POTHURI VISWANADHA RAJU,** residing at D.No.1-4-25, Ayyappa Swamy Temple Street, Near Addavanthena, Suryanarayanapuram, Bhimavaram, West Godavari District - 534202, Andhra Pradesh. I have changed my Name from **POTHURI HARITHA PRIYA (Old Name) to HARITHA PRIYA DANDU (New Name).** Hence after all my documents and correspondence will be continue with my New Names as **HARITHA PRIYA DANDU.**

CHANGE OF NAME

I, **BOLLIMPALLI MOHINI GEETA (New Name), W/O NAGA VENKATA SUBBA RAO,** Previously Called **VATTIKUTI GITAMOHINI (Old Name),** Resident of D.No:27-3-62, Netagi Street, Near Sai Baba Temple, Srirampuram, Bhimavaram, W.G.Dt., Pin:534202, Andhrapradesh. I have changed my name from **VATTIKUTI GITAMOHINI (Old Name) To BOLLIMPALLI MOHINI GEETA (New Name)** for all practical purposes.

ప్రతి రేషన్ కార్డ్ హోల్డర్ ఈ కేవైసీ చేసుకోవాలి

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం ప్రతి రేషన్ కార్డు హోల్డర్ నుంచి ఈకెవైసీ తీసుకోవాలని ఎంపీడీవో రత్నకుమారి, తహసీల్దార్ చిన్నారావులు సూచించారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో ఎంపీపీ కార్యాలయంలో రేషన్‌షాపు డీలర్లు, వీఆర్‌వోలు, గ్రామ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి, ఈకెవైసీ, పిజిఆర్ఎస్‌ఫీడ్ బ్యాక్‌లపై సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల్లో గల కుటుంబ సభ్యులు ఆధార్ అప్డేట్ చేసి, డీలర్ ఈ పోస్ మిషన్‌లో ఈకెవైసీ చేయించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న వివిధ సర్వేలు గ్రామాలలో వీఆర్‌ఓలు, కార్యదర్శులు త్వరితగతిన పూర్తి చేయ్యాలని అన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్ డి రాయుడు మోహన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ చౌదరి, ఆర్‌ఐ అర్జమ్మ మండల పరిధిలో వివిధ గ్రామాలు నుండి వచ్చిన వీఆర్‌ఓలు, కార్యదర్శులు, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలల్లో అంగర పీహెచ్‌సీకి మొదటి స్థానం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలంకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ పరంగా 46 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ఆరోగ్య కేంద్రాలు వున్నాయి. వీటి ద్వారా ప్రతీ రోజు ప్రజలకు అనేక వైద్య ఆరోగ్యసేవలు అందజేస్తారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఫిబ్రవరి నెలకు గాను జిల్లా స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగరకు ప్రథమ స్థానం దక్కింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగర వైద్య అధికారి డా పిఎన్ఎస్‌డి రత్నకుమారి మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం వచ్చినందులకు చాలా సంతోషంగా ఉందని, క్షేత్ర స్థాయి, హెడ్ క్వార్టర్ సిబ్బంది సమిష్టి కృషి వల్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు సహాయ సహకారంలతో అది సాధ్యం అయ్యిందని, అందరికి ధన్యవాదములు తెలియజేసారు.

గృహ నిర్మాణ పథకంపై అవగాహన: పీడీ

విశాలాంధ్ర - కొవ్వూరు : ప్రభుత్వం ఇంటి నిర్మాణంకు ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయం మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో లబ్ధిదారులతో గృహ నిర్మాణ పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 21,584 మంది అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాల దశలో ఉన్న లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ పథకంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జిల్లావ్యాప్తంగా ఉన్న సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , గృహ నిర్మాణ సంస్థ, గ్రామ మండల స్థాయి అధికారులతో కలిసి అవగాహన కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ శ్రీ ప్రశాంతి ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ఎస్సీ బీసీలకు రూ.50,000 , ఎస్టీలకు రూ.75000 ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా గృహ నిర్మాణ పనులను ఎటువంటి ఆటకం లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గృహ లబ్ధిదారుల ఇంటింటి సందర్శన కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 5804 మందికి సమాచారం ఇచ్చి 5758 లబ్ధిదారులను నేరుగా కలవడం జరిగింది అన్నారు. వారిలో 4409 మంది ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో గృహ నిర్మాణం చేపట్టేందుకు అంగీకరించినట్లు తెలిపారు. మే 2025 చివరి నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యడం కోసం జిల్లాకు 6 వేల గృహాలను లక్ష్యంగా నిర్దేశించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు. . ఈ పర్యటనలో భాగంగా కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో హౌసింగ్ డిప్యూటీ ఈ ఈ శేఖర్ బాబు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో కలిసి పర్యటించారు.

సత్యసాయి పథకం సిబ్బంది సమ్మె విరమణ

విశాలాంధ్ర - సీతానగరం: భేషరతుగా శ్రీ సత్యసాయి త్రాగు నీటి పథకం సిబ్బంది సమ్మె విరమణ చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం , సిఐటియు అనుబంధం సంఘం నిరవధిక సమ్మె డిమాండ్లు 21 నెలలుగా పెండింగ్‌లోవున్న జీతాలు వెంటనే చెల్లించాలని , పిఎఫ్, ఈఎస్ఐ కంటిన్యూ , పే స్లిప్ జారీ , ఉద్యోగ భద్రత, ఔట్సోర్సింగ్‌లో ప్రతి నెల పదోవ తేదీలోపు జీతాలు చెల్లించాలనే అంశాల ఆధారంగా సోమవారం నుంచి సమ్మె ప్రకటించడం తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి యునియన్ నాయకులతో స్థానిక కలక్టర్ క్యాంపు కార్యాలయంలో చర్చించి , ప్రభుత్వ పరంగా నిర్ణయాన్ని తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా త్రాగు నీటి పథకం సంఘం అధ్యక్షుడు కట్టామూరి వీరబాబు విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గారితో చర్చలు జరపగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా సమస్య పట్ల సానుకూలంగా స్పందించి అమరావతిలో చర్చలకి పిలిచిన నేపధ్యంలో బేషరతుగా సమ్మె విరమించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఉండుర్తి ఇస్సాక్, ఆర్డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజనీరు బీవిగిరి, పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

72 జంటలకు పెళ్లి కానుక

విశాలాంధ్ర - జగ్గంపేట : గత నెల రోజులుగా జరిగిన 72 జంటలకు బుధవారం రూ.14 లక్షల 40 వేలు టీడీపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ స్థానిక టీడీపి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలుగా భావించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20 వేలు పెళ్లి కానుక అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, పాఠంశెట్టి రవి, బొల్లంరెడ్డి రామకృష్ణ, పాఠంశెట్టి మురళీకృష్ణ, పోత బత్తుల శ్రీను, బోదిరెడ్ల సుబ్బారావు, శిలామంతుల వీరబాబు, పి వెంకటేశ్వరరావు, కొండ్రు అప్పలరాజు, మండపాక వెంకటేశ్వరరావు, సుంకర సీతారామయ్య, వెన్న వీరబాబు, కాకిలేటి రాయుడు, పొనగంటి బాబ్జి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఎస్సీ వర్గీకరణ నివేదికను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని మాల ఉప కులాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన చేసి జెవిఆర్ రమేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజీవ్ మిశ్రా కమిషన్ 2011 జనాభా లెక్కల ప్రకారం నివేదిక తయారుచేసి కూటమి ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇవ్వడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిపై కూటమి ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. 2025 జనాభా లెక్కల ప్రకారం మాలలు ఎంతమంది ఉన్నారు మాదిగలు ఎంతమంది ఉన్నారో తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు మాట్లాడుతూ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిటీని వెంటనే రద్దు పరచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్ది పృథ్వీరాజ్, సలాది డేవిడ్, సోమవారం అప్పారావు, అశోక్, సేవ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

గేట్ పరీక్షలో వన్నెపూడి విద్యార్థికి 111వ ర్యాంకు

విశా లాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామానికి చెందిన కందా చల్లారావు బుధవారం విడుదల చేసిన గేట్ పరీక్షలో ఆల్ ఇండియాలో 111 ర్యాంకుతో విజయం సాధించాడు. ఇతను త్రిబుల్ ఐటీ నూజివీడు నందు మెట్రాలజీ డిపార్ట్మెంట్‌లో 9.7 జీపీఏతో ఉత్తీర్ణుడయ్యాడు. పదో తరగతి జడ్పీపీ హైస్కూల్ వన్నెపూడి నందు 10/10 ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించాడు. తండ్రి దత్తాత్రేయుడు వ్యవసాయం, తల్లి వరలక్ష్మి గృహిణి. ఈ విద్యార్థిని వన్నెపూడి గ్రామ ప్రజలతోపాటు నాయకులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

నిందితుడు అరెస్టు..17 బుల్లెట్లు స్వాధీనం

విశాలాంధ్ర - కాకినాడ : ఒకేసారి జీవితంలో ఏదో ఒక దొంగతనం చేసి స్థిరపడిపోవాలనే దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. బ్యాంక్ లేదా ఏటీఎంలను దోచేద్దాం అనుకున్న ఒక పాత నేరస్తుడిని కాకినాడ పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి విషయాలను బుధవారం కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి బిందు మాధవ్ సర్పవరం పోలీస్ స్టేషన్లో కేసుకు సంబంధించి వివరాలు విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విశాఖపట్నంకు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసేటప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగం చేశాడని చెప్పారు. దీంతో అతని బ్యాంక్ అధికారులు సస్పెండ్ చేశారని చెప్పారు. ఈ క్రమంలో అతనికి ఉన్న చెడు వ్యసనాలు కారణంగా అతను గతంలో పనిచేసిన ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఏటిఎం నుంచి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రెండు లక్షల 30వేలు దొంగతనంతో పాటు ఒక సారి మెడలో గొలుసు దొంగిలించడం, నాలుగు సార్లు రాత్రి నేరాలు చేయడం, ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. చిటికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతాల పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిర పడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకొని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశారన్నారు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సిటీ, రూరల్ ప్రాంతాలతో పాటు సర్వీపట్నం, ఆంధ్ర-తమిళనాడు బోర్డర్ల వద్ద రెక్కీలు నిర్వహించాడని చెప్పారు. ఈ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిని అరెస్టు చేసి నేరస్తుడి నుండి బీహార్లో కొనుగోలు చేసిన రెండు పిస్టళ్లను, 17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ ఎస్డిపిఒ మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డివిఎస్ చైతన్యకృష్ణ, ఎస్సైలు మురళీమోహన్, రవీంద్రనాథ్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

కార్యదర్శులకు బయోమెట్రిక్ డివైజ్‌లు అందజేత

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బుధవారం 143 మంత్ర ఎల్1 బయోమెట్రిక్ డివైజ్‌లను ఎంపీడీవో నాతి బుజ్జి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వివిధ పథకాలకు సంబంధించి మరియు పింఛన్లు పంపిణీలో లబ్ధిదారుల బయోమెట్రిక్ అథంటికేషన్ త్వరితగతిని పూర్తి అగుటకు గాను ఈ డివైజ్‌లను గ్రామ వార్డు సచివాలయ శాఖ ద్వారా గండేపల్లి మండలానికి కేటాయించడం జరిగిందని ఆమె అన్నారు. సదరు డివైజ్‌లను పరిశీలన చేసి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. మంత్ర L1 బయోమెట్రిక్ డివైజ్‌లను పంపిణీ చేసి డివైస్‌ను వివిధ పథకాలకు వివిధ రకాల సర్వేలకు ఉపయోగించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో నాతి బుజ్జి సూచించారు.

శేషారత్నం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే దంపతులు పరామర్శ

విశాలాంధ్ర - అనపర్తి : మాజీ ఉపసర్పంచ్ కీ॥శే నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి సతీమణి శేషారత్నం ఇటీవల మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు శేషారత్నం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రారెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసీపీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), టీవీ సత్య నారాయణరెడ్డి, టీవీ సత్యనారాయణ రెడ్డి, తవలంపూడి అమ్మిరెడ్డి, ఎన్ సి ఆర్ మురళి, సబ్బెళ్ళ సత్యనారాయణ రెడ్డి, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫలించిన శ్రీ సత్యసాయి తాగు నీటి సమ్మె

విశాలాంధ్ర - సీతానగరం: ఫలించిన శ్రీ సత్యసాయి తాగు నీటి పథకం సిబ్బంది సమ్మె. రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చొరవతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సత్యాసాయి సిబ్బంది సమ్మె పై స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరుకొండ, సీతానగరం మండలాల్లోని గ్రామాలు, జగ్గంపేట నియోజక వర్గం గోకవరం, రంపచోడవరం నియోజక వర్గం దేవి పట్నం లోని గ్రామాలకు ఈ పథకం వల్ల గ్రామస్తులకు త్రాగునీరు లభిస్తుంది. సత్యసాయి మంచినీటి సరఫరా ఉద్యోగుల సమస్యకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చొరవతో పరిష్కారం దిశగా తొలి అడుగు పడింది. సుమారు 24 నెలలకు పైగా జీతాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సత్యసాయి ఉద్యోగులు. అలాగే సత్య సాయి డ్రింకింగ్ వాటర్ ఉద్యోగుల సమస్యకు పరిష్కారం దిశగా పవన్ కళ్యాణ్ దృష్టి సరించడంతో ముందస్తుగా రెండు నెలలు జీతాలు మంజూరు చేసేందుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సరఫరా ఉద్యోగుల సమస్యలను తెలుసుకుని..వారి సమస్యలను పరిష్కరిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయని అన్నారు.

నేడే కలక్టరేట్ లో జాబ్ మేళా

విశాలాంధ్ర - తూర్పుగోదావరి: మార్చి 20 గురువారం ఉదయం 'వికాస' ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో 'జాబ్ మేళా' నిర్వహిస్తున్నట్లు' వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.లచ్చారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళలో జి ఎస్ ఎల్ ఆసుపత్రి నందు స్టాఫ్ నర్స్, హాస్టల్ మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్, ఎంసివి మోటో కార్పొ లో జి యమ్, మేనేజర్, అకౌంటెంట్, సేల్స్ ఎక్సక్యూటివ్, మహిళలకి ప్రత్యకంగా ఫోక్సకాన్ హైదరాబాద్ నందు ఆపరేటర్ , ఇండో ఎంఐఎం, పానాసోనిక్, హ్యుండయి కంపెనీలలో టెక్నిషియన్, ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, నర్సింగ్, జి ఎన్ ఎం,డిగ్రీ, ఎం బి ఏ, బిటెక్ ఉత్తీర్ణులైన 30 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ 20న కలెక్టరేట్ (బొమ్మూరు హార్లిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా) రాజమహేంద్రవరం వద్ద ఉదయం 9.30 గంటలకు విద్యా అర్హతల సర్టిఫికెట్స్, జెరాక్స్ కాపీ ల తో నేరుగా హాజరుకావలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు www.vikasajobs.com లేదా ఫోన్ నంబర్ 7660823903ను సంప్రదించాలన్నారు.

సోలార్ విద్యుత్‌తో మేలు : తిలక్‌కుమార్

విశాలాంధ్ర - రాజానగరం : సోలార్ విద్యుత్ తో అధిక మేలు చేకూరుతుందని,నూతన విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ తూర్పు గోదావరి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కే.తిలక్ కుమార్ అన్నారు.సోలార్ మోడల్ గ్రామంగా మండలంలోని దివాన్ చెరువు గ్రామం ఎప్పికవ్వడంతో విద్యుత్ శాఖ రాజానగరం ఏఈ వి.ఎన్ సుధాకర్ ఆధ్వర్యంలో పీఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకంపై దివాన్ చెరువు గ్రామంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఈ తిలక్ తొలుత జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల కోసం పీఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకం ద్వారా రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో సొంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసి బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి జిల్లా అధికార ప్రతినిధి దాసరి శ్రీనివాస రావు, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నీకల్ ఏం. రవి కుమార్, రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ, రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సన్యాసి రావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భూ రీసర్వే పనులు పరిశీలన

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం కురుకురు గ్రామంలో జరుగుతున్న భూ రిసర్వే పనులను కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగ రాణి సుష్మిత మాట్లాడుతూ కురుకూరు గ్రామంలో గతంలోరి సర్వేలో తప్పులు జరుగునందున ప్రభుత్వ ఆదేశాల మేరకు మరల రీ సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సర్వే కి సంబంధించి మూడు టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ సర్వే సక్రంగా చేయాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద రైతులు వీఆర్వోలుతో సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలను రైతులుఅధికారులకు వివరించారు. సమస్యల పరిష్కారానికి మరల గ్రామంలో రీ సర్వే చేయడం జరుగుతుందని ఆర్డీవో రాణి సుష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఓ ఎస్ తాసిల్దార్ ఎం శ్రీనివాస్ మండల సర్వే ఢిల్లేశ్వర్ రావు రైతులు ఎలమటి భాస్కరరావు సర్పంచ్ కోయిలమూడి అనంతలక్ష్మి కోయిలమూడి అచ్యుతరావు కలగర శ్రీనివాసరావు బేతిన వెంకట్రావు కోయిలమూడి శ్రీనివాసరావు వీఆర్వోలు సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ వహించాలి :ప్రసన్న శ్రీ

విశాలాంధ్ర - రాజానగరం : పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పై మరింత శ్రద్ధ వహించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం ఉపకులపతి ఆచార్య సత్తుపాటి ప్రసన్న శ్రీ అన్నారు. మండలంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం ప్రాంగణంలో వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన విసి తొలుత నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. హెల్త్ క్యాంపును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన వైద్య పరీక్షలు అందించాలని వైద్య బృందానికి సూచించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని చక్కని ఆరో గ్యంతో ఉన్నప్పుడే విద్యను బాగా అభ్యసించచ్చువచ్చని చెప్పారు. విశ్వవిద్యాలయంలో అందరికీ వైద్య సేవలు అం దించాలనే ఉద్దేశంతో ఈ మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశామన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులను వీసీ అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్, జిఎస్ఎల్ హాస్పిటల్, శ్రీవాణి దంత వైద్యశాల, డాక్టర్ నీరజ డయాబెటిస్ నుండి వైద్య బృందం హాజరై వైద్య సేవలు, పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.రాజశేఖర్, ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.స్వరూప, ప్రభుత్వ ఆసుపత్రి చర్మ వ్యాధుల వైద్యులు డాక్టర్ ఎం.హారిక, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్



విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ 'ఛాంపియన్ షిప్ -2025 సీజన్-5' పోటీలు విజయ వంతంగా ముగిశాయి అని ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో-ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల నుంచి తమిళనాడు రాష్ట్రం నుంచి కూడా ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్‌లు పాల్గొన్నారు. ఎండురన్స్ పోటీలకు ముఖ్య అతిథిగా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అఫ్ అడ్వాన్స్డ్ ఇంజనీరింగ్ గ్రూప్ డాక్టర్ గంగా రెడ్డి హాజరై పోటీలను జండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నం 2-30 నుంచి 3-30 వరకు హోరాహోరీగా సాగిన ఎండురన్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విజేతలను డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ పోటీలో మొదటి బహుమతిగా రఘు ఇంజనీరింగ్ కాలేజ్, విశాఖపట్నం, రన్నర్‌అప్‌గా ఎస్ఆర్‌కెఆర్ భీమవరం గెలుపొందారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ విన్నర్‌కి రూ.75,000లు, రన్నర్‌కి రూ.50,000, ఎండురన్స్ విన్నర్‌కి రూ.50 ,000, రన్నర్‌కి రూ.25,000 నగదు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి సురేష్, వివిధ విభాగాల డీన్‌లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌డివివియస్ భీమేశ్వర రెడ్డి మరియు ఇతర విభాగాధిపతులు, కో ఆర్డినేటర్స్ కే నాగ సురేష్, అడ్డూరి సీతారామమూర్తి, ప్రాజెక్ట్ అసోసియేట్ ఎం శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మురారి గ్రామంలో మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం వారు ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా జిఎస్ఎల్ దంత వైద్యశాల వైద్యులు స్కూల్ విద్యార్థులకు, గ్రామస్తులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. మొత్తం 265 మందికి పంటి పరీక్షలు, 210 మందికి కంటి పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. వారం రోజులుగా నిర్వహిస్తున్న ఈ క్యాంపు నేటితో ముగుస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురారి పంచాయతీ కార్యదర్శి శిరీష, మోహన్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ కో ఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ రాజు, ఎన్ఎస్ఎస్‌పిఓ డాక్టర్ కృష్ణ సాహి జిఎస్ఎల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహార మేళా

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ దిల్లీ వారిచే పౌష్టికాహార మేళ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అంగర ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ దిల్లీ వారిచే అయోడిన్ లోపం వల్ల పిల్లలకు ఎటువంటి అనారోగ్యాలు వస్తాయనే దాని గురించి పోషణ మేళా, ఐజిడి కోనసీమ జిల్లా కో ఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎదిగే పిల్లలకు ఎటువంటి పౌష్టికాహారం తీసుకోవాలి అనే దాని మీద మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకరమైన వంట పద్ధతులు మీ ఆహారాన్ని తెలుసుకోండి, పౌష్టికాహారం విషయాలపై అవగాహన కల్పించి, రింగ్ గేమ్, క్విజ్ ఏ పోషకాలు దేని నుండి లభిస్తాయి దాని గురించి అవగాహన కల్పించే గెలిచిన విద్యార్థులకు బహు మతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఓఆర్‌డబ్ల్యులు, ఎం వివి కళ్యాణి, ఎన్ లావణ్య, ఎస్ సునీత, ఎస్ దివ్య, బి సుబ్బయ్యమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వెల్ నెస్ సెంటర్‌కు టీవీ బహూకరణ

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్రానికి బుధవారం గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు టీవీ బహూకరించారు. అలాగే వేసవిలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకునే సమయంలో వడదెబ్బ తగలకుండా, ఎండ నుంచి కాపాడుకునేందుకు గాను ఆరోగ్య సిబ్బందికి గొడుగులు అందజేశారు. ఈ మేరకు సర్పంచ్ రాంబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమాన్ని ఆపలేరు

విశాలాంధ్ర - సామర్లకోట : హౌస్ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరని దళిత నాయకులు నేతల హరిబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదించడం పట్ల రాష్ట్ర మాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపుమేరకు వ్యతిరేకంగా నిరసనగా శాసన సభ్యులకు ఇళ్ళ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సామర్లకోట బలుసుల పేటకు చెందిన దళిత యువజన సంఘం నాయకుడు వైసిపి సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు, జై భీమ్ దళిత ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి భీపల్లి పండు తదితర దళిత నాయకులను బుధవారం హౌస్ అరెస్ట్ చేశారు. దళితులు నిరసన నేపథ్యంలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఇంటి వద్ద సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

విశాలాంధ్ర -కొవ్వూరు : కుటుంబ పోషణకై ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్ల పక్కన వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారస్తులకు అండగా నిలుస్తూ గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు గుబ్బల రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ రాజమండ్రి వారి ఆధ్వర్యంలో బుధవారం కొవ్వూరు పట్టణంలోని కాలేజ్ సెంటర్ వద్ద కొబ్బరి బొండాలు పూల వ్యాపారాలు ఫ్రూట్స్ వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారస్తులకు వ్యాపార గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు మద్దిపాటి సత్యనారాయణ, పాలంకి రాంబాబు, వి సతీష్,, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కొండపల్లి గ్రామ కాపురస్తులు **కండపల్లి జ్యోతి గారు (భర్త) డేవిడ్ రాజు** ఇచ్చిన సంజయషి పై మావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కొండపల్లి గ్రామంలో డోర్ నెం: 4-39 లో చగ. 242 లు ఖళీ నివాసం స్థలము అందలి బంగళా పెంకుటిల్లు ది. **20-02-2015**వ తేదిన పెద్దాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిష్టరు కాబడిన నెం :-618/2025 సెటిల్మెంట్ దస్తావేజు రిత్యా దఖలు పడినది. సదరు **నెం:618/2015** సెటిల్మెంట్ దస్తావేజు కి లింక్ డాక్యుమెంట్ అయిన **ది.21-08-2017**వ తేదిన పెద్దాపురం సబ్ రిజిష్టరు కార్యాలయంలో **దస్తావేజు నెం :- 2470/2017** గా రిజిష్టర్ కాబడిన దస్తావేజు నా క్లైంట్ **ది.24-02-2025** తేదిన కొండపల్లి గ్రామం నుండి పెద్దాపురం బ్యాంకుకు వెళ్ళిన సమయంలో మార్గం మధ్యలో పడిపోయింది. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యడల నాకు గాని నాక్లయింట్ **కండవల్లి జ్యోతి** గారికి అందచేయ వలసినదిగా కోరుచున్నాము. సదరు దస్తావేజు ను పురస్కరించుకొని ఎటువంటి లావాదేవిలు జరిపిన యడల నా క్లైంట్ ను బైండ్ చేయని అట్ల చేసిన యడల నా క్లైంట్ తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని ఇందు మూలాగా తెలియచేయడమైనది. నా క్లైంట్ ఈ దస్తావేజులను వేరిటాస్ హౌసింగ్ ఫైనాన్స్, పిఠాపురం బ్రాంచ్ వారికి కుదువ పెట్టి డబ్బులు అప్పుగా తీసుకోనుచున్నాను. **నెం 2470/2017** దస్తావేజు కి ప్రత్యామ్నాయంగా సర్టిఫైడ్ కాపీని ఆ బ్రాంచ్ కి హామీగా డిపాజిట్ చేస్తున్నారు. కావున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజనల్ దస్తావేజ్ ఎవరికైనా దొరికిన ఎడల నా క్లైంట్‌కి ఇవ్వగలరని తెలియ జేస్తున్నాను, ఆ దస్తావేజు ఎవరికైనా దొరికిన యడల దానిని వివరయినా వినియోగించిన యడల చట్ట విరుద్ధము అగును, వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగును. కావున ఈ ప్రకటన జారి చేయడమైనది.

టి.సత్యనారాయణ, అద్వకేట్,
డోర్ నెం.10-11-6, పెద్దాపురం
సెల్ 9885657091

నూతన భవనం నిర్మించాలని వినతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకొని 20 సంవత్సరాలు దాటిందని, నూతన భవనం వెంటనే పునః నిర్మించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బుధవారం ఆర్జేడీ సుధారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్స్ రోజు రోజుకీ తగ్గుతూ వస్తున్నాయని, 12 గ్రామాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్నటువంటి ఈ ప్రభుత్వ కళాశాలను కాపాడుకోవాలన్నారు. ఎప్పుడు కూలిపోతాయో తెలియని బీటలు వారిన గోడల మధ్య విద్యార్థులకు రక్షణ లేదని, ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే, కళాశాల నూతన భవనం వెంటనే నిర్మించాలని, అలాగే ఖాళీగా ఉన్న పిఈటి పోస్ట్ భర్తీ చేసి ఆటస్థలం అభివృద్ధి చేయాలన్నారు. కళాశాల సరిహద్దులు సర్వే చేయించి కబ్జా దారులు నుండి కాపాడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. వెంటనే విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో కూడిన భవనం వెంటనే నిర్మించాలని కోరుతున్నామన్నారు. దాతలు ఇచ్చిన స్థలానికి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ వారి సైట్ ఆన్లైన్‌లో చూపిస్తున్న స్థలానికి సంబంధం లేదని, దాతలు ఇచ్చిన స్థలం మొత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కాలేజి కమిటీ పేరుతో కాలేజి ఆస్తులతో ఆర్థిక కార్యకలాపాలు సాగిస్తున్న కమిటీని రద్దు చేయాలని అలాగే వారి ఆర్థిక కార్య కలాపాలపై విచారణ జరపాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్, రవికుమార్ పాల్గొన్నారు.

సత్తిబాబు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం జేగురుపాడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్తిబాబు (40) గత రెండు సంవత్సరాల కాలం నుంచి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మంచం పైనే కదలలేని పరిస్థితుల్లో జీవిస్తున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించడం భారంగా మారింది. ప్రభుత్వం బెడ్ రీడ్ పేషంట్లకు ఇచ్చే, పదిహేనువేల రూపాయలు పెన్షన్ మంజూరైతే కొంత వెసులుబాటు ఉంటుంది. తొంభై శాతం వైకల్యాన్ని గుర్తించి ధృవపత్రం ఇచ్చారు. అయినా పింఛను మాత్రం మంజూరు కాలేదు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ కడియం మండల అధ్యక్షులు బొరుసు సుబ్రమణ్యం, కన్వీనర్ ఆకుల శ్రీధర్ లు నాగిరెడ్డి సత్తిబాబు కుటుంబాన్ని కలిసి, తమ వంతు సహాయంగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సమస్య రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు చిక్కాల శ్రీనివాసు, గారపాటి తాతబ్బాయి, దాసరి ముత్యం, బొప్పన లోవరాజు, రామచంద్రరావు, గార పాటి కృష్ణ చౌదరి, గుర్రాల రామ్మోహన్, నాగిరెడ్డి రామకృష్ణ, చిన్న బాబు, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో దేవరపల్లి లోనిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు డాక్టర్లు కే నారాయణరావు , పి సురేష్ రమేష్ వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు ఉచితంగా మందులు సఫరా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కేశిరాజు సీతారామయ్య సంఘం అధ్యక్షుడు పప్పు వెంకట రామారావు కోశాధికారి గద్దె కృష్ణారావు తూర్పుగోదావరి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బండి సూర్యప్రకాశరావులు మాట్లాడుతూ విశ్రాంతి ఉద్యోగులు తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారుజ ఎన్టీఆర్ వైద్య సేవ నెట్వర్క్ సహకారాలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఈడుపుగంటి నాగేశ్వరరావు షేక్ సయ్యద్ అలీ ఎలమాటిసత్యనారాయణ సిహెచ్ఎస సుగుణ లత సంఘ సభ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

శాసనసభను విద్యార్థులు సందర్శన

శాలాంధ్ర - కాకినాడ : అమరావతిలో జరుగుతున్న రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎమ్మెస్ఎన్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు అసెంబ్లీ, శాసన మండలిని బుధవారం సందర్శించారు. ఇటీవల శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శాసనసభ సమావేశాలను విద్యార్థులు సందర్శించుటకు అనుమతించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ పిజి పొలిటికల్ సైన్స్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు అసెంబ్లీ మరియు మండలిని అధ్యయన యాత్రలో భాగంగా సందర్శించారు. కోర్స్ కోఆర్డినేటర్ డా జోసెఫ్ స్టీఫెన్ ఆధ్వర్యాన రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాలను పర్యవేక్షించారు. క్యాంపస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ ప్రశాంతిశ్రీ, అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఎం పోచయ్య విభాగ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్శన యాత్రలో విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కె హరిబాబు, డాక్టర్ ఎం గోపి మరియు పొలిటికల్ సైన్స్ స్టూడెంట్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆటోలకు ట్రాఫిక్ స్టిక్కర్లు అందజేత

విశాలాంధ్ర -కొవ్వూరు : ప్రయాణికుల భద్రతతో పాటు ప్రమాదాలు జరిగే సమయంలో తక్షణమే ఆచూకీ తెలుసుకునేందుకు ఉపయోగపడే సెక్యూరిటీ నెంబర్లు ఆటో డ్రైవర్లకు అందించడం జరిగిందని కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం అన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద కొవ్వూరు పట్టణ ఆటోలకు ట్రాఫిక్ నెంబర్ల స్టిక్కర్లను అందించారు. ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశానుసారం కొవ్వూరు డిఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నెంబర్లను ప్రయాణికుల భద్రత కొరకు ఆటో డ్రైవర్ వివరాలను తెలిపే పత్రికను అందించడం జరిగిందని వీటి ద్వారా ప్రయాణికులకు భద్రతతో పాటు ప్రమాదాలు జరిగే సమయంలో తక్షణమే వివరాలను తెలుసుకునేందుకు వేలు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఓపెన్ రీచ్ లో డ్రెడ్జింగ్?

విశాలాంధ్ర-తాళ్లపూడి : తాళ్లపూడి మండలం, కొవ్వూరు మండలాల ఉమ్మడి ఇసుక ఓపెన్ రీచ్‌లో ఇసుక కోసం నిర్వాహకులు అనేక పాట్లు పడుతూ, గోదావరి నదికి తూట్లు పెట్టి బాటలు వేసి మరి డ్రెడ్జింగ్‌కి శ్రీకారం చుట్టారని అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అధికారులకు అందిన ఫిర్యాదుల మేరకు వేగేశ్వరపురం రీచ్ లో డ్రెడ్జింగ్ బోట్‌ను, మెషిన్‌ను మంగళ వారం రాత్రి అధికారులు సీజ్ చేశారు. మైనింగ్ ఏ.డి ఆధ్వర్యంలో దాడులు జరిపి పడవను, మిషన్‌ను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఓపెన్ రీచ్‌లో డ్రెడ్జింగ్ అనేది నిర్వాహకుల ఆలోచన మేరకే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందనడంలో సందేహం లేదు. నిర్వాహకులు మాత్రం బోట్ ద్వారా ఇసుక తీయలేదన్న వాదన వినిపిస్తున్నారు. బోట్, మిషన్ సీజ్ చేశారు తప్ప దీనిపై పోలీసు, రెవెన్యూ ఎటువంటి సమాచారం వెల్లడించడం లేదు. సీజ్ చేసి రెంటిలో ఏదో శాఖకు అప్పగించాల్సి ఉండగా దానిపై చర్యలు లేవు. కేసు నమోదు చేసారా? ఫైన్ విధించారా? అన్నది దాడులు జరిగి రోజు కావస్తున్నా తేట తెల్లం కాలేదు. ఓపెన్ రీచ్ నిర్వహణపై ఉన్న నిబంధనలు అమలు కానా రావటం లేదు. ఇసుకను ట్రాక్టర్ పై తీసుకువచ్చి స్టాక్ పాయింట్ వద్ద లోడింగ్ చేయాలి. ఎటువంటి మెషీన్లు రీచ్లో వినియోగించకూడదు. కానీ ప్రస్తుతం రెండు మండలాలకు చెందిన ఓపెన్ రీచ్ లో మిషన్లు, అడ్డదిడ్డంగా బాటలు తప్ప ఇసుక నిల్వలు ఎక్కడా కానరావడం లేదు. ఓపెన్ రీచ్ లో ఎడ్ల బళ్లకు, ట్రాక్టర్ల కు ఉచితం అన్న ప్రభుత్వ నిబంధన అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టెండర్లలో ఎమ్మెల్యే ప్రమేయం లేదు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో గల క్యాంటీన్ టెండర్లలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రమేయం ఉందంటూ వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను టీడీపీకి చెందిన ఎస్సీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సామర్లకోట టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ విస్తరణ శిక్షణ కేంద్రంలో గత 10 సవత్సరాలుగా కుక్కల అప్పారావు అనే వ్యక్తి అధికారులను బెదిరించి క్యాంటీన్ నిర్వహిస్తున్నడని దీనిపై ఫిర్యాదు చేయగా టెండర్లు పిలవాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో టెండర్లు పిలవడం జరిగిందని అన్నారు. ఈటీసీ ప్రిన్సిపాల్ సెలవులో వెళ్లిన కారణంగా టెండర్లు ఓపెన్ చేయలేదని దీంతో వైసీపీ నాయకులు ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే పై లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అందుగుల జార్జి చక్రవర్తి తాతపూడి కృష్ణబాబు, కాళ్ల రవీంద్ర బాబు, గుడాల శంకర్, పోలేపల్లి బాబీ, కాపవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులపై ఫిర్యాదు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట విస్తరణ శిక్షణ కేంద్రంలో క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి టెండర్లలో తమకు అన్యాయం జరిగేలా టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం సామర్లకోట హెడ్ పోస్ట్ ఆఫీస్ నుంచి రాష్ట్రపతి ముర్ముకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు పంపారు. ఈ సందర్భంగా ప్రస్తుత క్యాంటీన్ నిర్వాహకుడు, కుక్కల అప్పారావు మాట్లాడుతూ ఈ క్యాంటీన్ ద్వారా తమ కుటుంబం జీవనోపాధి పొందుతున్నామని తనకు కాదని వేరే వాళ్లకు క్యాంటీన్ అప్పగించేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగం శివ, నేతల హరిబాబు, మహిళలు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ హోం కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ హోం ఫర్ సీనియర్ సిటిజన్స్ (ఓల్డేజ హోమ్)ను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్, రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావుతో కలిసి సందర్శించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వృద్ధులకు అందిస్తున్న సదుపాయాలు, ఇతర వసతులను ఈ సందర్భంగా వైడీ రామారావు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ వాత్సల్య హోమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ గదులను పరిశీలించి, వృద్ధులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ సాంబమూర్తి నగర్ నిర్వహిస్తున్న ప్రభుత్వ అంధుల ఆశమం ప్రత్యామ్నాయ భవనాల పరిశీలనలో భాగంగా తిమ్మాపురంలోని రెడ్ క్రాస్ గ్రీన్‌ఫీల్డ్ అంధుల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. అంధ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, కల్పిస్తున్న ఇతర సదుపాయాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేరుగా అంధ విద్యార్థులతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా

కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో అంకితభావంతో ఇండియన్ రెడ్ క్రాస్ చేస్తున్న వివిధ సేవలపట్ల సంతృప్తిగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్‌కి, అంధ విద్యార్థులకు రెడ్‌క్రాస్ సిబ్బంది ఆహ్లాదకరమైన వాతావరణంలో అమూల్యమైన సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. కాకినాడ సాంబమూర్తి నగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంకి ప్రత్యామ్నాయ భవనం నిమిత్తం కాకినాడ పట్టణంలోని వివిధ భవనాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ్ గోపాల్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - గోపాలపురం : వెనుకబడిన తరగతులు, బీసీ కులములకు చెందిన వారికి స్వయం ఉపాధి పథకము ద్వారా ఆర్థిక సహాయము ప్రభుత్వ సబ్సిడీతో బ్యాంకులోన్ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో బివిఎస్ శ్రీనివాస్ తెలిపారు. కాపు సామాజిక వర్గం వారికి అనగా కాపు తెలగ బలిజ ఒంటరి సామాజిక వర్గముల వారికి స్వయం ఉపాధి పథకము ద్వారా ఆర్థిక సహాయం ప్రభుత్వ సబ్సిడీతో బ్యాంకులోను, అదేవిధంగా ఆర్థికముగా వెనుకబడిన తరగతులు ఈ డబ్ల్యూ ఎస్ వారికి అనగా ఆర్యవైశ్య రెడ్డి క్షత్రియ కమ్మ బ్రాహ్మణ మరియు ఇబీసీ సామాజిక వర్గముల వారికి సమయం ఉపాధి పథకము ద్వారా ఆర్థిక సహాయము ప్రభుత్వ సబ్సిడీ తో బ్యాంకు లోన్ ఇస్తున్నారు. మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చి వారి శిక్షణ పూర్తి అయిన తర్వాత వారికి కుట్టుమిషన్లు అందజేస్తారు. 22 లోపు దరఖాస్తులను మీసేవ లేదా గ్రామ సచివాలయలలో ఆన్లైన్ చేసుకొనవచ్చునని ఎంపీడీవో తెలిపారు.

23న ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

విశాలాంధ్ర - రాజోలు : ఈనెల 23న పి గన్నవరం మండలం చాకలిపాలెం కృష్ణ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు మెగా ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కంచర్ల వెంకట్రావు(బాబి) తెలిపారు. బుధవారం తాటిపాకలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈపరిచయ వేదికకు ఉత్తరాంధ్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుండి 650 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాసు శ్రీను, లక్కింశెట్టి బాబులు, కుసుమంచి పాపారావు, కంచర్ల కృష్ణ మోహన్, గ్రంధి గణేష్ గుప్తా, నాళం కిట్టు, పువ్వాడ కృష్ణ, ఫేకేటి సతీష్, శింగంశెట్టి కుమార్, వారణాసి శ్రీనివాస్ గుప్తా, పోశెట్టి సూరిబాబు పాల్గొన్నారు.

అన్యాయం చేస్తే ప్రతి ఘటన తప్పదు

విశాలాంధ్ర - అమలాపురం : మాలలపై పగబట్టిన చంద్రబాబు మంద కృష్ణతో కుమ్మక్కై రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్లపై దాడి చేసిన చంద్రబాబుపై మాలలు తిరుగుబాటు తప్పదనీ మాలసంఘల ఐక్య వేదిక నాయకుడు జంగా బాబూరావు హెచ్చరించారు. బుధవారం అమలాపురం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ మాలల జనాభా రేషియో ప్రకారం జరగాలి అన్నారు. వన్ మెన్ కమిషన్ రద్దు చేయాలి. ప్రస్తుత జనాభా ప్రకారం వర్గీకరణ చేయాలి. న్యాయ ప్రకారం వర్గీకరణ చేయాలన్నారు జంగా బాబూరావు, ఇసుకపట్ల రఘుబాబు, గెడ్డం సురేష్ బాబు, గొల్లపల్లి డేవిడ్ రాజు, నెల్లి లక్ష్మీపతి, పెనుమాల చిట్టిబాబు, దేవరపల్లి శాంతి కుమార్, ఊటాల వెంకటేష్, రేవు తిరుపతి రావు, పోలమూరి మోహన్ బాబు, రవ్వ భూషణం, మట్టా సత్తిబాబు, జిత్తుక సత్యనారాయణ, శాంతి కుమార్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: వెనుకబడిన తరగతుల వర్గాల నుండి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన బీసీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాల వారికి స్వయం ఉపాధి పథకాలు, జనరిక్ ఫార్మసీలు, ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న అర్హులైన లబ్ధిదారులు ఎపిఒబిఎమ్ఎస్. ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో మార్చి 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి పథకంకు ఆర్థిక సహాయము చేయుటకు 3 స్లాబులుగా విభజించడం జరిగిం దన్నారు. యూనిట్ విలువ రూ.2.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50 శాతం సబ్సిడీ లేదా రూ.75,000/- లు మించకుండా, మిగిలిన సొమ్ము బ్యాంకు రుణంగా ఆర్థిక సహాయం. యూనిట్ విలువ రూ.2.00 లక్షలు నుంచి రు.3.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50 శాతం సబ్సిడీ లేదా రు.1,25,000లు మించకుండా, మిగిలిన సొమ్ము బ్యాంకు రుణంగా, యూనిట్ విలువ రు.3.00 లక్షలు నుండి రూ.5.00 లక్షలు వరకు ఉన్న యూనిట్లకు 50 శాతము సబ్సిడీ లేదా రూ.2,00,000 లు మించకుండా , మిగిలిన సొమ్ము బ్యాంకు రుణంగా అందించబడు తుందని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులు 21 సం.లు నుండి 60 సం.లు మధ్య వయస్సు కలిగి వారు రైస్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్, జనరిక్ ఫార్మసీ కొరకు బి ఫార్మసీ లేక డి ఫార్మసీ సర్టిఫికెట్ కలిగినవారు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన లబ్దిదారులు నేరుగా వారి రైస్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో, మొబైల్ ఫోను, మీ-సేవా లేక గ్రామ సచివాలయము ద్వారా తీసుకోబడిన కుల ధృవపత్రము, విద్యార్హతలు, పథకము మంజూరుకు కావలసిన అనుభవం వగైరా సర్టిఫికెట్లతో దగ్గరలో ఉన్న నెట్ సెంటరు, మీ సేవా, గ్రామ సచివాల యంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి : జేసీ

విశాలాంధ్ర- ఏలూరు: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రత్యేక అధికారి పి.ధాత్రిరెడ్డి అన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం జేసి, డిసిసిబి ప్రత్యేక అధికారి ధాత్రిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు వ్యవసాయ సీజన్ సమయంలో పంట రుణాలు అందించాలని, రైతులు దరఖాస్తు చేసిన 20 రోజులలోగా రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో వ్యాపార కార్యకలాపాలను పూర్తిస్థాయిలో కంప్యూటరీకరిం చాలన్నారు. డిసిసిబి వ్యాపార పరిధిని మరింత విస్తరించి, బ్యాంకును మరింత అభివృద్ధి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల నుండి రుణాల రికవరీలు

నూరుశాతం ఉన్నాయని, వారి స్వయం ఉపాధికి రుణాలను అందించి మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని జేసీ సూచించారు. నిరర్ధక రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రుణాల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాబడి,వ్యయాలను ఆమోదించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను కూడా సభలో ఆమోదించారు. సమావేశంలో జిల్లా సహకార శాఖాధికారి ఎ. శ్రీనివాస్, డిసిసిబి సీఈఓ సింహాచలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, సహకార శాఖ పర్సన్ ఇంచార్జ్ లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హైవే ప్రక్కనే మద్యం దుకాణం

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రామవరం గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై ఇదేనా 100 మీటర్ల దూరం అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. హైవేకు 100 మీటర్ల దూరంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేసుకోవాలనే నిబంధనలు ఉన్నా, వాటిని బేఖాతర్ చేస్తూ ఇటీవల దుకాణం వెలసింది. ఎమ్మెల్సీ కోడ్ అనంతరం ఎక్సైజ్ శాఖ అనుమతులు ఇచ్చిన మద్యం షాపుల్లో రామవరం దుకాణం ఒకటి. ఆ షాపును హైవే ప్రక్కనే ఏర్పాటు చేసిన ఆ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. హైవే పక్కనే పెట్టినా పట్టించుకోక పోవడం పట్ల పలువురు మండిపడుతున్నారు. ఐతే ఇదే విషయాన్ని అడిగేందుకు పెద్దాపురం ఎక్సైజ్ సీఐకు ఫోన్ చేసినా ఆయన లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.

మృతుల కుటుంబాలకు

పరామర్శ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన దాసరి ధర్మరాజు మరియు బొల్లు రాజారావులు ఇటీవల అకాలంగా మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబం సభ్యులును ప్రత్తిపాడు నియోజవర్గ వైయస్సార్సిపి నాయకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరు మురళి రాజు పరామర్శించి సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, గుమ్మిడి రామకృష్ణ, నానిపల్లి రమణ, దోమలంక బాబ్జి, తిమ్మిశెట్టి రాజా తదితరులు పరామర్శించారు.

కేర్ గివెర్స్ పై తల్లి తండ్రులకు అవగాహన

విశాలాంధ్ర - కొత్తపేట : పారా సంస్థ వారి ఆధ్వర్యంలో కొత్తపేట భవిత కేంద్రము వద్ద కేర్ గివెర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను విభిన్న ప్రతిభా వంతుల కోఆర్డినేటర్ బదుగు మహిమ రావు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ప్రతిభావంతుల పిల్లల తల్లితండ్రులకు వారి యొక్క పిల్లలను ఏ విధముగా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా ఎలా తయారు చేయాలి, రోజువారి కాలకృత్యాలు వారంతట వారే చేసుకునేలా పిల్లలను ప్రోత్సహించాలి అనే విషయమై ఆయన వివరిస్తూ తల్లితండ్రులతో ప్రాక్టీస్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల హక్కుల ఆక్టివిస్ట్ బదుగు సుబ్బాయమ్మ రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యి విభిన్న ప్రతిభా వంతులకు ఉన్నటువంటి హక్కుల సంక్షేమ పథకాల కొరకు అవగాహన కల్పించారు ఐఈ కో ఆర్డినేటర్ ఎంవివి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక విద్యను పిల్లల అందుకోవడంలో తల్లిదండ్రులు సహకరించాల న్నారు. ఎంపీడీవో పిఎస్ సురేష్ కుమార్, మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లల విషయంలో సమస్యలను పరిశీలించి పై స్థాయి అధికారులకు ఈ సమస్యలను తెలియ పరచడానికి తన వంతు బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. చివరగా డాక్టర్ ఎన్ సంగీత ఫిజియో థెరపీ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం పారా అడ్మినిస్ట్రేటర్ జి సింహారాయులు చేతుల మీదుగా పిల్లలకు కావలసి టిఎల్ఎం కిట్, తులసీధర్ అనే పిల్ల వాడికి వీల్ చైర్ అందించారు. ఐఈ ఆర్‌పి టీచర్స్, సత్యనారాయణ, వెంకటేశ్వర రావు కొత్తపేట బ్లాక్ కోఆర్డినేటర్ ఐశయ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటో రికార్డులు సక్రంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆటోల నిర్వహణలో డ్రైవర్లు సక్రమంగా రికార్డులను నిర్వహించాలని, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆటో డ్రైవర్లకు సూచించారు. ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లో ఆటో డ్రైవర్లకు బుధవారం సిఐ విద్యాసాగర్ అవగాహన కల్పించారు. ఆటోలో రికార్డులు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్‌లు సక్రమంగా ఉండాలని సక్రమంగా నిర్వహించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్‌లు సక్రమంగా లేకపోతే తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఈ విషయాన్ని ఆటో డ్రైవర్ల అంతా ముందుగా గుర్తించి ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఏర్పాటు చేసుకోవాలని విద్యాసాగర్ కోరారు. డ్రైవర్లు ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన కోరారు.

విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి బుధవారంనాడు హిందీ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు కూటమి నాయకులు మజ్జిగ లస్సి ప్యాకెట్లు అందజేశారు మండలంలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలలో కూటమి నాయకులు విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు మాధవరపు వెంకటేశ్వరరావు దాసరి శేషారావు పసుపులేటి శివ నాగ ప్రసాద్ దుగ్గిన గంగాధరరావునాయుడు సిద్ధ తాతబ్బాయి సూరిసెట్టి బాలుటిడిపి నాయకులు బిక్కిన నాగరాజు అనపర్తి వాసు లక్క శ్రీనివాస్ బుధవారం నాడు హింది పరీక్షకు ఐదు సెంటర్లలో 10 24 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 997 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని దీనిలో రెగ్యులర్ 10 22 మంది గాను 995 మంది పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ లు ఎం తిరుమల దాసు అప్పారావు తెలిపారు.

ఏబిసిడి వర్గీకరణ పై మాట మారుస్తున్న పెద్దలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక మాల మహానాడు రాష్ట్ర కార్యాలయం నందు బుధవారం విలేకర్ల సమావేశం జరిగింది. ఏబీసీడీ వర్గీకరణ పై గత 20 సంవత్సరాల నుండి మాల, మాదిగల మధ్య జరుగుతున్న క్యాటగిరి రిజర్వేషన్ పై మంగళవారం అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్గీకరణ అంశంపై మాట్లాడటం జరిగింది. ఈ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ముతోటి పౌలు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు ఈ వర్గీకరణ అంశంపై పెద్దన్న పాత్ర పోషించాలి అని, ఈ ఆంధ్రప్రదేశ్ లోనే అత్యధిక మెజార్టీ కలిగిన మాలలు కోటి మంది ఉన్నారు. వారిలో ఎస్సీలు లో ఉండబడిన మాదిగలు 40 లక్షల జనాభా మాత్రమే ఉన్నారు. అందులో భాగంగా మాదిగలకు 5% శాతం రిజర్వేషన్ అని చెప్పడం జరిగింది. మాలలకు 6% శాతం రిజర్వేషన్ అని చెప్పడం జరిగింది. 2024 జనాభా లెక్కల ప్రకారం తెలిస్తే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కోటి మంది మాలలో 40 లక్షల మంది మాదిగలు ఉన్నారని, ఈ లెక్కలను తేల్చమని ఏబీసీడీ వర్గీకరణ అంశంపై అప్పుడు మాట్లాడాలి అని ఈ ప్రెస్ మీట్ ద్వారా గవర్నమెంట్ కి డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా అధ్యక్షుడు మైనర్ బాబు వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కొట్టెల కమలాకర్, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము తోటి చంటి, నియోజకవర్గం అధ్యక్షుడు విప్పర్ల విజయేందర్,మండల అధ్యక్షుడు నేలటూరి ఆదామ్, శావల్యపురం మండల ప్రధాన కార్యదర్శి సాతులూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

శభాష్ సునీతా విలియమ్స్

విశాలాంధ్ర - కాట్రేనికోన : అంతరిక్షంలో నలుగురు వ్యోమగాములతో పాటు గత 9 నెలలు నుండి చిక్కుకుపోయి నేడు భూమి మీద క్షేమంగా దిగిన మన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌కి శుభాభినందనలును తాను గీసిన చిత్రం ద్వారా కాట్రేనికోనకు చెందిన చిత్రకారుడు అంజి ఆకొండి తెలిపారు. సునీతా విలియమ్స్ ఒక ఇంటర్వ్యూలో చెప్పినట్టు తన కూడా అంత రిక్ష ప్రయాణంలో భగవద్గీత, వినాయక ప్రతిమ ఎప్పుడూ కూడా ఉంటాయి అని అన్నట్టుగా వాటిని చేతితో పట్టుకుని భూమి మీదకి దిగుతున్నట్టుగా గీసిన నీటిరంగుల చిత్రం 59 సంవత్సరాల వయస్సులో అనుకోని పరిస్థితులు ఎదురైనా, మొక్కవోని ధైర్యంతో, భగవద్గీతను తోడుగా చేసుకొని, ఆరు నూరైనా, అనుకున్న కార్యాన్ని పూర్తి చేసి, ప్రపంచానికి గొప్ప సందేశాన్ని ఇచ్చిన సునీతా విలియమ్స్‌కు ధన్యవాదాలు. ఇకపై మీరే మాకు ప్రేరణ. తల్లి కడుపులో బిడ్డ ఉండేది 280 రోజులు మాత్రమే సునీతా విలియమ్స్ అంతరిక్షంలో గడిపిన కాలం 287 రోజులు. అంటే ఆవిడ 60 సంవత్సరాల వయస్సులో పునర్జన్మ ఎత్తినట్లే.

అభయాంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర పెదపాడు: అభయాంజనేయ స్వామి దేవాలయం ఆదాయం రూ. 12 లక్షల8వేల 963లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.తారకేశ్వర రావు తెలిపారు. బుధవారం స్వామివారి ఆలయంలో లెక్కింపు కార్యక్రమం జరిగింది.ఈ లెక్కింపు కార్యక్రమంలో వచ్చిన సొమ్ము 80 రోజులకు రూ.12 లక్షల8 వేల 963లు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరుజిల్లా పర్యవేక్షణ అధికారిగా సురేష్ కుమార్, ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. తారకేశ్వరావు, గ్రామ పెద్దలు పావులూ రామారావు, వడ్డీ వాసవి,వడ్డీ రాము,ఆలయ సిబ్బంది సేవ బృందం పాల్గొన్నారు.

డాక్టర్ సిఎస్ఎన్‌లో 27న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డాక్టర్ సి.ఎస్.ఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ పోతిన లోకమాన్, డాక్టర్ సి.ఎస్.ఎన్ కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ తెలిపారు. బుధవారం కళాశాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జాబ్‌మేళాలో 20 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. డిగ్రీ, పీజీ, బీటెక్, ఇంటర్మీడియట్, టెన్త్ విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనవచ్చని, అర్హులైన విద్యార్థులు నైపుణ్యం.ఎపి.గవ్.ఇన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చని, కళాశాలలో కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సకుమళ్ల సత్య నారాయణ, జాబ్ మేళా కోఆర్డినేటర్ ఎం.రాధిక, ఎ.ఓ నిమ్మల ఆంజనే యులు, వైస్ ప్రిన్సిపాల్ జి.వి.రమణ, హెచ్ఓడి సిహెచ్ కృష్ణారావు, బి.ప్రభా కర్ రావు, ఎం.రాజ్‌కమల్ జి.సుధా తదితరులు పాల్గొన్నారు.

పంటల తెగుళ్లపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-చింతలపూడి: ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఏరువాక కేంద్రం, ఏలూరు సమన్వయ కర్త డా. కె. ఫణి కుమార్,శాస్త్రవేత్త ఎన్.నాగేంద్ర బాబు బుధవారం చింతలపూడి మండలంలోని వెంకటాద్రిగూడెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని కె.మీనా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమన్వయ కర్త డా.కె.ఫణి కుమార్ వరి, మొక్కజొన్న, ఆయిల్ పామ్ పంటలలో వివిధ పురుగులు, తెగుళ్ల గురించిన రైతుల సందేహాలను రైతులకు నివృత్తి చేశారు.అనంతరం ఎన్.నాగేంద్ర బాబు,శాస్త్రవేత్త వరిని నేరుగా వెదజల్లే పద్ధతి సాగు విధానాన్ని వివరించి అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిని కె. మీనా కుమారి మాట్లాడుతు ప్రతీ రైతు కూడా రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని, ఖర్చు తగ్గించుకునే విధంగా రైతులు వ్యవసాయం చేయాలని ప్రభుత్వం అందించే పథకాలను సరైన విధంగా ఉపయోగించుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వెంకటాద్రిగూడెం రైతు సేవా కేంద్రం సిబ్బంది అజయ్, రేచర్ల రైతు సేవా కేంద్రం సిబ్బంది చిన్నా,ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బాబావారి వార్షికోత్సవం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని తాడువాయి గ్రామంలో వేంచేసియున్న సాయిబాబా వారి గుడి దగ్గర వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి భక్తులు పాల్గొని బాబావారిని దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు గుడి చైర్మన్ కొడవటి సుబ్బారావు 11 గం. నుండి అన్న ప్రసాద వితరణ జరిపించారు. భక్త బృందం సభ్యులు పర్యవేక్షించారు.